కథ

# ఈరమ్మ ఇషారా

◆ ఐతా చంద్రయ్య ◆

‘‘వచ్చేటప్పుడు గంగాధర్‌ను తీసుకొస్తానమ్మా!’’ కాలేజి కెళ్తూ కూతురు చెప్పిన మాటల ధోరణి ఈరమ్మ బుర్రలో కలకలం రేపింది.

బెల్లం చుట్టూ ఈగలు మూగినట్టు — తన చుట్టూ మూగిన జనాలకు కుడిచెయ్యి వేడివేడి ఇడ్లీ ప్లేట్లందిస్తుంది. మరోవైపు ఎడమ చెయ్యి డబ్బులు వసూలు చేసి గల్లాపెట్టెలో వేస్తుంది యాంత్రికంగా.

ఈరమ్మ ఇడ్లీలు ఆ లేబర్ కాలనీకి వర ప్రసాదం లాంటివి. ఆవిడ తయారుచేసే ఇడ్లీలో, వాటిమీద వేసే కొబ్బరి చట్నీలో ఏం మహాత్య ముందోగాని — ఈరమ్మ ఇడ్లీలను పుల్లారెడ్డి స్వీట్స్‌లా తినేస్తారక్కడి జనాలు. ధర తక్కువ — రుచి ఎక్కువ కాబట్టే బయటి వారు కూడా పోటీలు పడ్తారా ఇడ్లీలకు.

గత ఇరవయ్యేళ్ల నుండి ఈరమ్మ ఇడ్లీ వ్యాపారం పెరిగింది. నాణ్యత మాత్రం ఆవ గింజంత తగ్గలేదు ఆ విషయం సగర్వంగా చెప్పుకుంటారా ప్రాంతం ప్రజలు.

ఈరమ్మది పెంకుటిల్లు. ఆ పెంకుటిల్లు నానుకుని రేకుల షెడ్డు. షెడ్డులో వోపక్క రెండు మూడు బెంచీలున్నా — అవి నామకార్థమే. పాత గిరాకు లెవ్వరూ కూర్చోరా బెంచీల మీద నిల్చుండే ఇడ్లీలు తింటూ ఇంటి విషయాలూ, ప్రపంచ రాజకీయాలూ ముచ్చటించుకోవడం అదో సరదా. షెడ్డుకు మరోపక్క వెడల్పాటి గద్దె, గద్దెమీద రెండు పెద్ద స్టౌవ్‌లు. ఒక స్టౌవ్ మీద ఇడ్లీ పాత్ర. మరోదాని మీద టీ గిన్నె. ఆ రెండు స్టౌవ్‌లు రోజూ ఉదయం ఆరు నుండి పద్దాకా అల్లా ఉద్దీన్ అద్భుత దీపాల్లా వెలుగు తుంటాయి. ఆ తర్వాత తుఫాను తర్వాత ప్రశాంతత అలుముకుంటుందక్కడ. ఎందుకంటే — పది దాటాక అక్కడ ఇడ్లీలు గానీ, టీ గానీ దొరకవు.

ఈరమ్మ కలల పంట ఉమ. రెక్కలు ముక్కలు చేసుకుంటుందిగాని — కూతురు కాళ్లకు మట్టి అంటనీయదు.

అక్షరమంటే ఏమిటో ఈరమ్మకు తెలీదు కాని కూతురు ఉమను మాత్రం లక్షలు ఖర్చుచేసి మెడిసిన్ చదివిస్తుంది. తల్లి మనసు వెన్నపూస అని ఉమకు తెలుసు. ఫస్ట్‌క్లాసు సాధించి తీరాలని — పట్టువదలని విక్రమార్కుడిలా చదివింది. అనుకున్నట్టుగా శ్రమకు తగిన ఫలితం లభించింది ఇంటర్లో. ఎంసెట్లో రాంకు దొరికింది. ఇప్పుడు మెడిసిన్ ఫైనల్. తల్లి త్యాగనిరతికి మనసులోనే జోహార్లర్పిస్తుంది — ఉమ ఎస్సెస్సీ వరకు పప్పురుబ్బడంలో, అంట్లు తోమడంలో తల్లికి సాయపడేది. ఇంటర్లో ఎంటర్ కాగానే.

‘‘ఇంక నువ్వు బాగా సదువుకో ఉమా! బాగా సదివి నువ్వు డాక్టరువు గావాలె. ఇంటి పనీ హోటల్ పనీ... అన్నీ నేంజూసుక్కుంట అంది ఈరమ్మ ఆ మాటల వెనుక అద్భుతమైన ఆశయం ధ్వనించింది.

అప్పుడే ఉమ బలవంతంమీద పప్పు రుబ్బేందుకో గ్రైండరు వచ్చేసింది. హోటల్లో గ్లాసులూ, ప్లేట్లూ కడిగేందుకో కుర్రాడు కుదిరాడు.

‘‘డబ్బా హోటల్ ఈరమ్మ కూతురు డాక్టరమ్మైతుందటా!’’ అని ఎవరన్నా నోరెల్ల బెడితే ఈరమ్మ ఊరుకోదు.

‘‘ఎందుగ్గావద్దనా? బిల్లు కలకటేర్ కొడుకు జిల్లా కల్‌కటేరు గాలేదా?’’ అని నోరు మూయిస్తుంది.

‘‘ఉమంటే మట్టిలో మాణిక్యం, బుద్ధిమంతురాలు’’ అని హోటల్ గిరాకులు ముచ్చటించుకుంటుంటే ఈరమ్మకు కొబ్బరి మిఠాయి తింటున్నట్టనిపిస్తుంది.

ఉమ కడిగిన ముత్యంలాగుంటుంది. రాజహంసలా నడుస్తుంది. మొహమ్మీద సన్నజాజి మొగ్గలాంటి పొడగాటి ముక్కూ, ముక్కును అస్తమానం కనిపెడుతూ గండు తుమ్మెదల్లా కదులుతున్న కాటుక కళ్లూ, నల్లని కనుబొమ్మల మధ్య

◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆

కథల పోటీల్లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆ ◆

పవిత్ర భావాల్ని రేకెత్తించే ఎర్రని బొట్టూ... ఎలాంటి వారినైనా ఇట్టే ఆకర్షిస్తుంది. తలతిప్పితే చెవుల రింగులు ఎదుటి వారి గుండెల్లో తళుక్కుమంటాయి.

ఆ గంగాధరెవరో, ఎట్లుంటాడో, వాళ్లమ్మా నాన్న లేమంటారో, ఎటు పొయ్యి ఎటొస్తుందో..

## పులి నోటిలో పడిన ఎలుకలా కేక లేసింది.



డో ఉన్నట్టుంది'' బిల్లు డబ్బులకు చేయి చాచని ఈరమ్మ అంతరంగమట్టే పసికట్టాడు బట్టల కొట్టు గుమాస్తా — పాండురంగం.

''ఔను పాండన్నా! పతి మనిషికి ఏదో సమ స్యుంటుంది గదా!'' డబ్బులందుకుంది.

ఆనాడు.... మెడిసిన్లో సీటు దొరగ్గానే ఉమ నో అయ్య చేతిలో పెడితే తన బాధ్యత తీరిపోతుం దనుకుంది. అదే విషయం కూతురు చెవిలో వేసిందో సారి.

''పెండ్లైతే డాక్టర్ చదవడం కుదరదమ్మా! చదువు మానేసి వంటింటి కుందేలునైపోతాను'' బలాయించింది ఉమ.

ఔను... ఇంతకష్టపడి ఉమను చదివించింది

ఒక పక్క అనుమానాల తరంగాలు ఈరమ్మ ను కలవర పెడ్తుంటే మరోవైపు ఇప్పుడైనా కూతు రు పెళ్లివైపు మొగ్గుతున్నందుకు ఆనందకెరటా లెగిరి పడ్తున్నాయావిడలో.

''చట్నీ లేకుండా ఇస్తే ఇడ్లీలెట్లా దినాలె ఈర మ్మా?'' స్పిన్నింగ్ మిల్ కార్మికుడు నరసయ్య ప్లేటు ముందుకు చాచాడు. నాలిక్కరుచుకుని చట్నీ వడ్డించింది.

''ఈరమ్మ మనిషిక్కడుందేగాని మనసెక్క

## కథ

# అంతా గజిబిజి!

'కమల్ సాధనాకు అటు ప్రేమ వ్యవహారంలోనే కాదు, ఇటు నటనలోను అంత గజిబిజిగా వుంది. పూజాభట్ మరొక రూట్‌లో వెళ్ళి పోవటంతో ఒంటరిగా మిగిలిపోయాడు. మరోప్రక్క పూజాభట్ పితాశ్రీ మహేష్‌భట్ తియ్యబోయే చిత్రం ''మేరా అప్నే'' లోంచి అతనిని తొలగించాడు.



వంటింట్లో పడేసెతందుకా? ఊహు! ఉమ డాక్టర్ గావాలె. లేబర్లకు సేవజెయ్యాలె...

మళ్లీ తనా ఊసెత్తలేదు.

వారం రోజుల క్రితం — రాత్రి భోజనాలయ్యాక.

''అమ్మా! నేనో సంగతి చెబుతాను. కోపానికి రావద్దు మరి'' గోముగా అడిగింది ఉమ కలువకళ్లను తమాషాగా తిప్పేస్తూ.

ఉమ అలా ఎన్నడూ ఏదీ చెప్పలేదు. అడగలేదు. ఈరమ్మ హృదయ తంత్రులు అవ్యక్తమైన అనుభూతితో స్పందించాయి.

''చెప్పమ్మా!'' కూతురి తల నిమిరింది.

''నేనూ... నేను...'' పచ్చివెలక్కాయ గొంతులో విక్కుకుంది.

ఉమవాలకం నవ్వు తెప్పించింది.

''ఏంది బిడ్డా... ఏమైందీ....ఎందుకింత ఇదై పోతున్నావూ? సీదా చెప్పెయ్ మతలబేందో...'' ఆవలింత లాగలేదు.

''నేనూ, గంగాధరనే యం.డి.ఫైనలియర బ్బాయి ప్రేమించుకున్నాం'' వాగుపక్క చెలిమ ఊటలా ముంచుకొచ్చింది సిగ్గు.

వులుక్కి పడింది ఈరమ్మ. నిద్రపారిపోయింది. యం.డి.అంటే యం.బి.బి.యస్ కంటే పెద్ద చదువని ఉమనే చెప్పిందోసారి.

''ప్రేమంటే సిన్మాల్ల ప్రేమనా?''

ఏం జవాబు చెప్పాలో తోచలేదు ఉమకు. తల్లి ఒడిలో తలదాచుకుంది. ఐదు నిముషాలు గడ్డకట్టుకుపోయాయి.

''ప్రేమంటే ఉత్తుత్తిదా....?'' ఈరమ్మ గుండె కవాటాలు టపటపలాడాయి.

''కాదమ్మా!'' తల్లి మెడచుట్టూ చేతుల హారమేసింది. పెళ్ళి చేసుకోవాలనుకున్నామమ్మా! అది కాని పనేమీ కాదమ్మా!''

''అదికాదు ఉమా... ఆడపిల్ల బతుకు...'' తల్లి నోరు మూసి.

''అదంతా నాకు తెలుసమ్మా. పెళ్లికాకముందే తొందరపడేదాన్ని కానమ్మా. నేను ఈరమ్మ కూతురునమ్మా!''

మాతృహృదయం వేడి తగిలిన వెన్నలా కరిగి పెదాల ద్వారా వెల్లడైంది.

''ఆ పిల్లగాన్నోసారి నేం జూడాలె బిడ్డా!'' కూతురు నుదురు ముద్దాడింది.

ఈ రోజు తీసుకొస్తానంది.

ఆ పిల్లగాడు ఉమకంటే ఎక్కువనే చదివిండు కాని... మంచివాడేనో కాదో...ఉమనెట్ల చూసుకుంటడో... ఉమ అత్తగారింటికి పోతే నేనొక్కదాన్నే ఉండాలె. ఉమనిడిచి ఎట్లా ఉండాలె?... ఆడపిల్లంటె ఆడపిల్లనే గదా!

గుండెలు పిండినట్టనిపించింది.

టైం పదైంది. సామాన్లన్నీ సర్దుకుని కుర్రాడితో చెప్పి ఇంట్లోకి రాగానే ఆకలి పిలిచింది. భోంచేసి మంచమ్మీద నడుం వాల్చింది. రోజుట్లాగా నిద్ర రాలేదు.

జీవితం ఎన్ని మలుపులు తిరిగి ఎటునడుస్తుంది? కన్నె పిల్లగా తనుకన్న కలలు నిజం కావాలని జీవితమనే ప రస్తాలో ఎన్ని రోజులెదిరి చూచింది? అదేమైంది?

●●●

**అక్షరమంటే ఈరమ్మకు తెలియదు కానీ కూతురు ఉమను మెడిసిన్ చదివిస్తోంది.**

●●●

కోటి ఆశల్ని కొంగులో దాచుకుని నాంచారయ్య ఇంట్లో కొత్తపెళ్లి కూతురుగా అడుగుపెట్టింది. అత్తా మామాలు లేరు. భర్త నాంచారయ్య అందగాడు. తనంటే పడి ఛస్తాడు. ఇల్లు చిన్నదే కాని నాంచారయ్య మనసు పెద్దది. పాలేరుగా పంజేస్తున్నా బట్టా పొట్టకు వావులేదు.

ఆ రోజు రాత్రే తమ తనువులు ఒకటి కాబోతున్నాయి. ఆడపడుచులు లేరు. ఆర్భాటాలు లేవు. ఏవేవో అనుభూతులు గిలిగింతలు పెడుతున్నాయి భర్త దొర ఇంటి నుండి తిరిగొచ్చే సరికి తయారై ఉండాలె. చెరువునుండి నీళ్లు దెచ్చి పెట్టుకుంటే అప్పుడు బయటికెళ్లే అగత్యముండదు.

సూర్యుడు పడమటి కొండల్ని పలుకరిస్తున్నాడు. చీకటి తెరలు దిగబోతున్నాయి. నిండు నీళ్ల బిందె చంకలో బెట్టుకుని కంది చేన్లోంచి వస్తుంది. వెనక నుంచెవరో జబ్బపట్టి లాగారు. బొంగరంలా వెనుదిరిగింది. ఉరుములేకుండా పిడుగు పడింది.

దొర... రంగనాథం దొర... తన పెళ్లికి భార్యతో సహా వచ్చి ఆశీర్వదించిన నాంచారయ్య కామందు. తనను గుర్తుబట్టలేదేమో...

''దొరా... నేను మీ పాలేరు పెండ్లాన్ని దొరా'' అనేలోగా చీర అతని చేతుల్లో కెళ్ళిపోయింది.

''నువ్వు నా సొత్తువే'' వెకిలి నవ్వు.

రంగనాథం కబంధ హస్తాలు సున్నితమైన తన శరీరాంగాలను తడుముతున్నాయి. సుడి గుండంలో చిక్కుకుంది.

''నేనొంటిదాన్ని కాద్దొరా. నీకాల్మొక్త నన్నిడిచి పెట్టుదొరా!'' కాళ్లా వేళ్లా పడింది. ఫలితం శూన్యంనరాల్లో వేడి, గుండెల్లో మంట. కోపం బుసలు కొడుతుంది. బిగువైన అవయవ సౌందర్యం అతణ్ణే రెచ్చగొట్టిందేమో మీసాలు మెలేసాడు. తన బుగ్గల మీద ముద్దుల వర్షం కురిసింది. బలాన్నంతా కూడ గట్టుకుని తోసేసింది. మొదలు నరికిన చెట్టోలె పడిపోయిందు. మొహ

●●●

**ఈరమ్మ మనిషిగా అక్కడుందే కానీ మనసెక్కడో వుంది.**

●●●

మీ్మద ఉమ్మేసి తను పరుగెత్త బోయి బోర్లా పడిపోయింది. పులినోటిలో పడిన ఎలుకలా కేకలేసింది. ఆకలి సింహం ఆక్రమించింది. తన శీలం కుక్కలు చింపిన విస్తరైపోతుంటే ప్రాణంలేని బిందె సాక్ష్యంగా నిల్చుంది. అప్పుడు పరుగెత్తు కొచ్చాడు నాంచారయ్య — మసక చీకట్లోంచి. నాంచారయ్య పిడికిళ్ళు బిగుసుకు పోయినై. కళ్ళు అగ్ని గోళాలైపోయినై. శివమెత్తి దొరమీద పడిపోయాడు. కొద్దిసేపు ముష్టియుద్ధం జరిగింది.

దొర చేతికి దొరికిన పెద్ద నల్లసరపుగుండు నాంచారయ్య తల పగులగొట్టింది. తన గర్భకోశం నుండి శక్తివంతమైన విద్యుత్తరంగమొకటి పైకిపాగి భుజాల్లోకి చేరుకుంది. కింది పెదవి పళ్ల మధ్య రక్తసిక్తమైంది. దొరథోతి సర్దుకుంటున్నాడు. రక్తం మడుగులో భర్త. అదే రాయెత్తి దొరమీదికి విసిరింది కసిగా. నాంచారయ్య కంటే ఘోరంగా కొట్టుకుంటూ బండబూతులు తీడుతూ ప్రాణం విడిచాడా పాపాత్ముడు.

★★★★

"అమ్మా వాళ్లొస్తున్నారే!" పి.టి. ఉషలా పరుగెత్తు కొచ్చింది ఉమ.

"వాళ్లంటే...?!"

"గంగాధరూ, వాళ్లమా. వాళ్లమ్మ చిన్ననే వాళ్లూరి నుండి వచ్చిందట. మన పరిస్థితి అంతా చెప్పేసిన. ఓపిగ్గా విని దీవించిందమ్మా. నీతో మాట్లాడి ముహూర్తాలు పెట్టిస్తానంది".

అడక్క ముందే ఐస్‌క్రీం దొరికిన చిన్నపిల్లలాగుంది ఉమ ప్రవర్తన. పెళ్లంటే అంత హుషారొచ్చిందా?

వచ్చిన వారు కూర్చోగానే తల్లిని పరిచయం చేసింది ఉమ.

గంగాధర్ చిలిపి చూపులు అరుణవర్ణమైన ఉమ బుగ్గల్ని తడుముతున్నాయి. ఊహాకందని అనుభూతులు ఉమను ముట్టేస్తున్నాయి. టీలందిస్తున్న ఈరమ్మ ఒళ్లంతా కళ్ళు చేసుకుంది. గంగాధర్ ఎర్రగా, బొద్దుగా, అందంగా ఉన్నాడ. తృప్తిగా నవ్వుకుంది లోలోపల.

"మా గంగాధర్ తండ్రి — వాడు చిన్నగున్నప్పుడే చనిపోయిండు. నేనే పెంచి పెద్ద జేసినా" టీ కప్పు ఖాళీ చేస్తుంది గంగాధర్ తల్లి — ఠీవిగా.

"మీదే వూరు?" ఈరమ్మ కనురెప్పలు కదల్లేదు.

చెప్పింది. ఖాళీ కప్పు కిందుంచుతూ

"మా భూములన్నీ కౌలుకిచ్చి ఇక్కడనే ఉంటున్నాం.

మీ సంగతంతా చెప్పింది ఉమ" అంటూ ఈరమ్మను ఆపాద మస్తకం పరిశీలించింది గంగాధర్ తల్లి.

"నీ పేరు అన్నపూర్ణమ్మ గదూ!" ఈరమ్మ కళ్లల్లో ఆందోళన. నుదుటి మీద చెమట మెరుస్తుంది.

"ఔ....ను".

"రంగనాధం దొర పెళ్లానివి గదూ!"

"ఔను. నువ్వూ.... నువ్వు మా పాలేరు నాంచారయ్య పెళ్లానివా?" అన్నపూర్ణమ్మ మొహం పంచరంగుల చిత్రమైంది.

"ఔను" ఈరమ్మ గుండె ఫటేల్‌మంది.

"మళ్లా పెళ్లి జేసుక్కున్నవా?"

"చేస్తోలేదు" ఈరమ్మకు చుట్టూ ఉన్న గోడలు కరిగిపోయి కప్పు మీద కూలినట్టనిపిస్తుంది.

రక్తనాళాల్లోంచి పైకెక్కిన రక్తం కళ్లల్లో కొచ్చింది.

"ఐతే... ఈ ఉమా..."

"నేను కన్న కూతురే..." ఈరమ్మ కళ్ళు అనే అగ్నిగోళాల్లోంచి హాలాహలం చిమ్ముకొచ్చింది.

"ఈ పెండ్లి జరగడానికి వీల్లేదు" కొంగు మొహానకడ్డంగా పెట్టుకుని అరిచింది. ఉమ చెయ్యిబట్టి లోపలికి లాక్కెళ్లింది.

★


## అపూర్వశక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న వ్యక్తిని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగు జాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల రూ. 151/-తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా:

PARAS ASHRAM (W.M)

P.O. Maira Barith (GAYA)